DOWNLOADED FROM : https://cbseportal.com/

# Marking Scheme (2022-23)
## Subject: Telugu (007)
## Class: X

**Time: 3 Hrs.** **Max Marks: 80m**

---

**మూల్యాంకన సూచనలు**

1. 8 అక్షరదోషాలకు 1 మార్కు వంతున తగ్గించాలి.

2. చక్కటి వాక్యనిర్మాణంతో అర్థవంతంగా, దోషరహితంగా వ్రాసిన జవాబులకు పూర్తి మార్కులు ఇవ్వ వచ్చు.

**భాగము - ఏ**

**క్రింది గద్యాంశములలో ఏదైనా ఒకటి ఎన్నుకుని చదివి అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాయుము .** **5×1=5**

**1. ఎ.**

i) ఈ) తిమ్మక్క

ii) ఆ) తిమ్మక్క

iii) ఆ) ప్రఖ్యాతిగాంచిన

iv) ఆ) నీలాభట్టారక

v) ఈ) అన్నమాచార్య

**1. బి.**

i) ఆ) సంస్కృతం

ii) అ) మాణిక్యవీణ

iii) ఇ) మీజాన్ పత్రిక

iv) అ) విద్వాన్ పరీక్ష పాసయ్యాక

v) అ) సంస్కృత భాషలో పరిశోధన

**క్రింది గద్యాంశములలో ఏదైనా ఒకటి ఎన్నుకుని చదివి అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాయుము .** **5x1=5**

**2. ఎ.**

i) అ) పైవన్నీ

ii) ఈ) ఆ , ఇ

iii) ఇ) సమతుల్యత

iv) ఈ) పైవన్నీ

v) ఆ) ప్రధాన ఆధారం



DOWNLOADED FROM : https://cbseportal.com/

**2.బి**

i) ఇ) మచిలీపట్నం , నర్సాపురం.

ii) ఇ) ఆటోమన్ తురుష్కులు.

iii) ఆ) పోర్చుగీస్ నావికుడు.

iv) ఆ) ఐరోపా వర్తకుల

v ) ఈ) ఐరోపాకు , ఇండియాకు మధ్య

**భాగము - బి**

**3. దిగువనివ్వబడిన సంధులలో 4 ప్రశ్నలకు సమాధానము వ్రాయుము .** **4×1=4**

i) ఆ) హాయము పడి

ii) ఇ) తత్సమ శబ్దాలు

iii) ఇ) కుఱు , చిఱు , కడు , నడు , నిడు

iv) ఆ) ఇద్ధరి

v) ఈ) అ , ఇ

**4. దిగువనివ్వబడిన పద్య పాదమునకు గణ విభజన చేసి 4 ప్రశ్నలకు సరియైన సమాధానము గుర్తించుము.** **4x1=4**

i) ఆ) నగణము

ii) ఆ) అ - వా

iii) ఇ) మత్తేభం

iv) ఇ) గురువు

v) ఈ) శార్దూలం

**5 . క్రింది సమాసములలో 4 కి సరియైన సమాధానము గుర్తించుము .** **4x1=4**

i) ఇ)ద్విగుసమాసం

ii) ఆ)ద్వంద్వ సమాసం

iii) ఆ)రూపకసమాసం

iv) ఆ)బహువ్రిహి

v) ఇ) మోక్ష మనెడి లక్ష్మి

**6. క్రింది అలంకారములలో 4 కి సరియైన సమాధానము వ్రాయుము .** **4x1=4**

i) ఇ) సమర్థన

ii) ఇ) క్రమాలంకారం



DOWNLOADED FROM : https://cbseportal.com/

iii) ఆ) ఉపమాలంకారం

iv) ఈ) ఆ, అ

v ) ఆ) యథాసంఖ్యాలంకారం

**7. క్రింది గద్యమును చదివిఅడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానము వ్రాయుము.** **5×1=5**

i) ఆ) మేధాసంపత్తి , పౌరుషము

ii) ఇ) మూషికము

iii) ఈ) చూడాకర్ణుడు , వీణాకర్ణుడు

iv) అ) చూడాకర్ణుడు

v) ఇ) దారిద్ర్యము

**8. క్రింది పద్యము చదివి 4 ప్రశ్నలకు సమాధానము వ్రాయుము .** **4×1=4**

i) ఇ) ఉపమాలంకారం

ii) అ) వేదవ్యాసుడు

iii) ఇ) పార్వతి

iv) అ)భార్య , పత్ని

v) ఆ) భిక్ష

**9. ఈ క్రింది వాటికి సరైన సమాధానాలు గుర్తించండి.** **4×1=4**

i) ఆ) ఎక్కువగా

ii) ఈ) ఏ మాత్రం శ్రమ లేకుండా ఉండటం .

iii) ఆ) సహజంగా ఏర్పడినది.

iv) అ) ఆపదలో అదృష్టం కలిసి రావడం .

v) ఇ ) ఇసుకవేస్తే రాలనట్లుగా

**భాగము - సి**

**10. క్రింది ప్రశ్నలలో ఒక దానికి సమాధానము వ్రాయుము.**

ఒక ప్రశ్నకు జవాబు రాయాలి . అక్షర దోషములు లేకుండా చక్కటి వాక్య నిర్మాణంతో వ్రాసిన పూర్తి జవాబుకు 4 మార్కులు ఇవ్వవచ్చు. **1x4=4**

**i)** 'దన్యుడు' పాఠాన్ని రచించిన పరవస్తు చిన్నయసూరి మంథరుడు అనే తాబేలుచేత చెప్పించిన మాటలు ఎంతో సమర్థనీయంగా ఉన్నాయి. నాడు, నేడు, ఏనాడైనా ఆచరింపదగిన విషయాలే. మంథరుడు, "సంపదలు శాశ్వతం కాదు. యవ్వనం సెలయేఋకన్నా వేగంగా పరుగెడుతుంది. జీవితం నీటి బుడగలాంటిది. బుద్ధిమంతుడైనవాడు ధర్మాన్ని ఆచరించాలి. ధర్మాన్ని ఆచరించనివాడు పశ్చాత్తాపాన్నిపొంది, జీవించడంకోసం ఎక్కువ ఆరాటపడడం కూడా అనవసరం అంది.

Download FREE CBSE E-BOOKS FREE! CLICK HERE

DOWNLOADED FROM : https://cbseportal.com/

మంథరుడు చెప్పిన మాటలు విని హిరణ్యకుడు సంతోషించాడు. తరవాత హిరణ్యకుడు మంథరునితో ఇట్లా అన్నాడు. మంథరా! నీ మాటలు అమృతవర్షంలాగా ఉన్నాయి. నీ మాటలు వినడం వల్ల నాలో ఉన్న బాధలన్నీ పోయాయి. నేను ధన్యుణ్ణి అయ్యాను. 'మిత్రలాభాన్ని మించిన లాభం మరొకటిలేదు' అన్నమాటలు నాకెంతో కనువిప్పు కలిగించాయి అన్నాడు హిరణ్యకుడు.

మంథరుడు చెప్పిన మాటల్లో ఎంతో నీతి ఉంది. మనిషికి సంపాదన ఎంత ముఖ్యమో పరోపకారం కూడా అంతే ముఖ్యం. పిసినారితనం పనికిరాదు. దానివల్ల ఇతరులకు ప్రయోజనం కూడా ఉండదు - అందుకే నేను మంథరుని మాటలు సమర్థించగలుగుతున్నాను.

**ii)** వృద్ధునికి, యువకునికి మధ్య ఉన్న సంబంధం తల్లీ పిల్లల అనుబంధం కంటే గొప్పది. తండ్రి తనయుల సంబంధం కంటే మిన్న, భగవంతునికి భక్తునికి మధ్య ఉన్న సంబంధం వంటిది అని చెప్పవచ్చును. ఇద్దరు సత్పురుషుల మధ్య సంబంధం ఏర్పడితే అలాగే ఉంటుంది.

ప్రయోజకుడైన యువకుడు వృద్ధుని వద్ద నిలబడిన తీరు, అతని వేషం గమనిస్తే ఇది బోధపడుతుంది. భగవంతుడు ప్రత్యక్షమైతే, భక్తుడు ఎంత పరవశిస్తాడో అంతగా పరవశించాడు వృద్ధుని చూసిన యువకుడు. ఆ వృద్ధుని పాదాలకు కన్నీటితో అభిషేకం చేసిన తీరును గమనిస్తే అతనికి గల గౌరవభావన తెలుస్తుంది. అతనిని ఆశీర్వదిస్తున్న వృద్ధుని కళ్ళలోని ఆనందభాష్పాలు చూస్తే అతని పట్ల గల వాత్సల్యం తెలుస్తుంది. వారిద్దరికీ ఒకరంటే ఒకరికి చాలా ఇష్టం. వృద్ధుడికి తనకంటే కూడా ఆ కుర్రవాడంటేనే ఇష్టం. అలాగే ఆ కుర్రవానికీ, వారిద్దరి అనురాగాన్ని గమనిస్తే ఒకే ప్రాణం రెండు శరీరాలలో ఉందేమో అనిపిస్తుంది.

**11. క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్య ను వ్రాయుము . 2x2 =4**

కవి పరిచయం 1/2 మార్క్. సందర్భం 1/2మార్క్. భావం 1 మార్క్. ఒక దానికి జవాబు రాయాలి.

**i) పరిచయం** :- ఈ వాక్యం పరవస్తు చిన్నయసూరి రచించిన 'నీతిచంద్రిక' లోని 'మిత్రలాభం' నుండి గ్రహింపబడిన 'ధన్యుడు' అనే పాఠములోనిది.

**సందర్భం** :- చూడాకర్ణుడు భిక్షాపాత్రలోని అన్నం తిని, మిగిలిన దానిని చిలుకకొయ్యమీద పెట్టి నిద్రపోయేవాడు. దానిపైకి హిరణ్యకుడనే ఎలుక ఎక్కి దానిని తినేసేది. దాని వల్ల కలిగే నష్టాన్ని, కష్టాన్ని చూడాకర్ణుడు వీణాకర్ణునితో చెప్పగా, ఆ మాటలు విన్న వీణాకర్ణుడు పై మాటలు పలికెను.

**భావం** :- అల్పజంతువైన ఎలుకకు అంత ఎత్తున ఉన్న చిలుక కొయ్యపైకి ఎగిరే బలం ఎక్కడిది ? దీనికి ఏదో ఒక కారణం ఉండి ఉంటుందని భావము.

**ii) పరిచయం** :- ఈ వాక్యం పులికంటి కృష్ణారెడ్డి రచించిన 'కథావాహిని' నుండి స్వీకరించిన 'గోరంత దీపాలు' అనే పాఠములోనిది.

**సందర్భం** :- అనాథలను చేరదీసి, వారికి అండగా ఉండాలి. వారిని చదివించాలి. అప్పుడే వారు ప్రయోజకులౌతారు అని వృద్ధుడు రచయితతో పలికే సందర్భములోనిది.

**భావం** :- దీపం చిన్నదే కావచ్చు. కానీ అది ఇచ్చే కాంతి చీకటిని పోగొడుతుంది. అనాథ బాలురు కూడా చిన్న దీపాల వంటి వారే. కాసింత సానుభూతి అనే చమురు వేస్తే వారు గోరంత దీపాలౌతారు. అవి ఏనాటికో ఓ నాటికి కొండంత వెలుగునిస్తాయని వృద్ధుడన్నాడని భావము.

**iii) పరిచయం** :- ఈ వాక్యం ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్ సంపాదకత్వంలో వెలువడిన 'మహిళావరణం' అనే గ్రంథం నుండి గ్రహింపబడిన 'మా ప్రయత్నం' అనే పాఠములోనిది.

**సందర్భం**:- మహిళావరణం పుస్తకం రూపొందించే క్రమంలో రచయిత్రులు చాలామంది స్త్రీలను కలిశారు. స్త్రీలు ఏం కావాలనుకొంటున్నారో పట్టించుకోకుండా సాగిన ఉద్యమాలు, వాటిలో ఘర్షణపడి నిగ్గుదేలి సృష్టించిన స్త్రీలూ - వీళ్ళందరి అనుభవాలతో చరిత్ర కొత్తగా పరిచయం అయినట్లు అనిపించిందని రచయిత్రులు తెలిపిన సందర్భంలోనిది.

Download FREE CBSE E-BOOKS
FREE!
CLICK HERE

DOWNLOADED FROM : https://cbseportal.com/

**భావం :-** స్త్రీల జీవితాలలో మార్పులు తీసుకురావాలని, సమాజంలో స్త్రీలకు కొత్త అర్థాలు, వెలుగులు సృష్టించాలని ఎంతోమంది కృషి చేశారు. స్త్రీలను ఎదగకుండా బాధిస్తున్న పితృస్వామ్య సమాజ అవలక్షణాలను ప్రశ్నించిన వారు ఎందరో ఉన్నారని పై వాక్యానికి భావము.

**iv) పరిచయం:-** ఈ వాక్యం బోయి భీమన్న రచించిన "జానపదుని జాబు" అనే పాఠములోనిది.

**సందర్భం:-** పగలంతా పనిచేసి అలసిపోయి రాత్రిపూట పడుకోబోతున్న కవితో అతని చెల్లెలు పలికిన సందర్భములోనిది.

**భావం:-** పల్లెటూరులో పని పాటలు చేసుకొని బతికే కవి తన మిత్రునికి లేఖ రాయడం మొదలుపెడతాడు. పగలంతా పనిచేసి అలసిన తనను తల్లి పడుకోమంటుంది. చదువుకొంటున్న చెల్లెలు మాత్రం ఈ లెక్క చెప్పి పడుకోమని అంటుందని పై వాక్యానికి భావము.

**12 . క్రింది పద్యములలో ఒక దానికి ప్రతిపదార్థము వ్రాయుము .** **1x6=6**

కవి పరిచయము :- one mark . పదవిభజన అన్వయ క్రమం one mark. ప్రతిపదార్థం , భావం 4 mark.

i) ఇష్ట = ఇప్పుడు

ఆకంఠంబుగన్ = కంఠము దాకా (గొంతు దాకా)

మాధుకర భిక్షాన్నంబు = మాధుకర రూపమైన భిక్షాన్నాన్ని

భక్షింపగాన్ = తినడానికి

లేకున్నన్ = లేకపోయేసరికి

కడున్ = మిక్కిలి

అంగలార్చెదవు = అంగలు వేస్తున్నావు (గంతులు వేస్తున్నావు)

మేలే = మంచిపని యేనా?

లేస్స = బాగున్నదా?

శాంతుండవే = నీవు శాంత గుణం కలవాడవేనా !

నీవార ముష్టింపచుల్ = ఏ పూటకు ఆ పూట పిడికెడు నివ్వరి వడ్లు దంచుకొని తినేవారూ

శాకాహారులు = కాయ కూరలు మాత్రమే తినేవారూ

కందభోజులు = దుంపలు మాత్రమే తినేవారూ

శిలోంఛ ప్రక్రముల్; శిల = కోత కోసిన వరిమళ్ళలో జారిపడిన కంకులు ఏరుకొని వాటితో బ్రతికేవారూ

ఉంఛ ప్రక్రముల్ = రచ్చరోళ్ళ వద్ద వడ్లు దంచేటప్పుడు చుట్టూ జారిపడిన బియ్యపు గింజలు ఏరుకొనడమే జీవనంగా కలవారూ అయిన

తాపసుల్ = తపస్సు చేసుకొనేవారూ కటకటా అక్కట కటా ! (అయిన మునులు)

నీకంటెన్ = నీ కన్న

మతిహీనులే = తెలివి తక్కువ వారా ? (చెప్పు)



DOWNLOADED FROM : https://cbseportal.com/

ii) శివరాజు = శివాజీ మహారాజు

అంతటన్ = అప్పుడు

మేల్ముసుంగుఁదెరలోన్; మేల్ముసుంగు = సువాసినీ స్త్రీలు వేసుకొనే మేలు ముసుగు యొక్క (బురఖా)

తెరలోన్ = తెరలోపల స్నిగ్ధాంబుదచ్ఛాయలోన్,

స్నిగ్ధ = దట్టమైన

అంబుద = మేఘము యొక్క

ఛాయలోన్ = నీడలో (మాటున నున్న)

నవసౌదామినిన్ = కొత్త మెరుపు తీగను

పోలు = పోలినట్లు ఉన్న

ఆ, యవన కాంతారత్నమున్ = ఆ రత్నము వంటి యవనకాంతను (మహమ్మదీయ స్త్రీని)

భక్తి గౌరవముల్ = భక్తియునూ, గౌరవమునూ

పాఱఁగన్ + చూచి = స్ఫురించేటట్లు చూసి

పల్కెన్ = ఈ విధంగా అన్నాడు

వనితారత్నంబులు = రత్నముల వంటి స్త్రీలు (శ్రేష్ఠులైన స్త్రీలు)

ఈ = ఈ భవ్య హైందవ భూ జంగమ పుణ్యదేవతలు;

భవ్య = శుభప్రదమైన

హైందవ భూ = భారత భూమిపై

జంగమ = సంచరించే (తిరుగాడే)

పుణ్యదేవతలు = పుణ్యప్రదమైన దేవతల వంటివారు

మాతా! = అమ్మా

తప్పున్ = మా వారు చేసిన తప్పును

సైరింపుమీ = మన్నింపుము (క్షమింపుము)

**13 . క్రింది వానిలో ఒక దానికి సందర్భ సహిత వ్యాఖ్య ను వ్రాయుము .**

పద్యభాగ అర్థ సందర్భాలు ఒక రెండింటికి జవాబు రాయాలి. **2×2=4**

పరిచయంబు1 mark . సందర్భం 1 mark . భావం 1 Mark అక్షర దోషాలు లేని జవాబుకు పూర్తి మార్కులు.

**i) పరిచయం:-** ఈ వాక్యం అయ్యలరాజు రామభద్రుడు రచించిన రామాభ్యుదయం ఆరవ ఆశ్వాసం నుండి గ్రహించిన 'సముద్ర లంఘనం' పాఠంలోనిది.

**సందర్భం:-** హనుమంతుడు సముద్రాన్ని దాటడానికి ఉద్యుక్తుడై మహేంద్రగిరి మీది నుంచి ఎగిరిన సందర్భంలోనిది.

**భావం :-** హనుమంతుడు తోకను ఆకాశానికి చాపాడు. బలమైన చేతులను నడుంమీద పెట్టి పాదములు దగ్గరగా పెట్టి ఒక ఉదుటున పైకి ఎగిరాడు. ఎగిరేటప్పుడు ఒక గొప్ప శబ్దము పుట్టింది.



DOWNLOADED FROM : https://cbseportal.com/

**ii) పరిచయం:-** ఈ వాక్యం మారన వెంకయ్య రచించిన 'శతక మధురిమ' అనే పాఠములోనిది

**సందర్భం:-** మంచి గుణాలు కలవాడు ఇతరులు తనకు కీడు తలపెట్టినా ఓర్పుతో ఇతరులకు అపకారం చేయడు. ఉపకారమే చేస్తాడు - అని కవి వివరించిన సందర్భములోనిది. .

**భావం :-** పెరుగును కవ్వముతో చిలికిన కొద్దీ ఎంతో మధురమైన వెన్నను ఇస్తుందని పై వాక్యానికి భావము.

**iii) పరిచయం:-** ఈవాక్యం డా॥ గడియారం వేంకట శేషశాస్త్రి రచించిన 'శ్రీ శివభారతము' తృతీయాశ్వాసం నుండి గ్రహింపబడిన 'మాతృభావన' అనే పాఠములోనిది.

**సందర్భం:-** మా సర్దారు తొందరపాటువల్ల జరిగిన ఈ తప్పుకు బాధపడకు. నిన్ను ఇప్పుడే మీ ఇంటికి చేరుస్తాను. నా సైన్యాన్ని తోడుగా పంపిస్తాను. నా తల్లిగా భావించి నిన్ను దోసిళ్ళపై నడిపిస్తానని శివాజీ యవన దేశపు స్త్రీతో పలికిన సందర్భములోనిది.

**భావం :-** అమ్మా ! నీవు కళ్ళలో సహనాన్ని కలిగి ఉండుమని శివాజీ తెలిపెనని భావము.

**iv) పరిచయం:-** ఈ వాక్యం విద్వాన్ విశ్వం రచించిన 'మాణిక్యవీణ' అనే పాఠంలోనిది.

**సందర్భం:-** సామాజిక అసమానతలు అనే రోగాలు కడుపులోని భయంకరమైన పుండులాగా కలవరపెడుతున్నాయని, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధితోపాటు, సమాజ జీవనశైలి ఎదగడం లేదని కవి వివరించిన సందర్భంలోనిది.

**భావం :-** సమాజంలో అసమానతలు పోవాలని, అంతరిక్ష ప్రయాణాల్లో అభివృద్ధిని సాధించడంవల్ల ఒరిగిందేమీ లేదని కొందరు అనవచ్చునని పై వాక్యానికి భావం.

**14. క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానము వ్రాయుము.** **1x4=4**

పద్య భాగ ప్రశ్నలలో ఒక దానికి జవాబు రాయాలి.

అక్షర దోషాలు లేని సరైన జవాబుకు పూర్తి మార్కులు

i) శివాజీ వ్యక్తిత్వము :

వ్యక్తిత్వం అంటే, మాటలకూ చేతలకూ తేడా లేనితనం.

1) ధర్మమూర్తి :

శివాజీ ధర్మప్రభువు. ఇతడు శత్రు దుర్గాలపై దండయాత్రకు పోయినప్పుడు, అక్కడ స్త్రీలకు హాని చేయవద్దని తన సర్దారులను ఆజ్ఞాపించేవాడు.

2) తప్పు చేస్తే శిక్ష :

సో దేవుడు కళ్యాణి దుర్గాన్ని జయించినా, రాణివాస స్త్రీని బంధించాడని, అతడిపై కోపించి ప్రాణం తీస్తానని శివాజీ హెచ్చరించాడు.

3) పశ్చాత్తాపం కలవాడు :

యవనకాంతను విడిపించి, తన సర్దారు తప్పు చేశాడనీ, అందుకు తన్ను మన్నించమనీ కోరి, ఆమెను పూజించి మర్యాదగా ఆమెను ఇంటికి పంపాడు.

4) క్షమామూర్తి :

సో దేవుడు తాను కావాలని తప్పు చేయలేదనీ, కోటను జయించిన ఉత్సాహంతో తాను తప్పు చేశాననీ, తన్ను మన్నించమని కోరగా, శివాజీ అతడిని క్షమించి విడిచాడు.

5) స్త్రీలపై గౌరవం :

పతివ్రతలు భూలోకంలో తిరిగే పుణ్య దేవతలని శివాజీ భావన. పతివ్రతలు భారత భాగ్య కల్పలతలని శివాజీ మెచ్చుకున్నాడు. స్త్రీలు అగ్నిజ్వాలలవంటి వారని, అపచారం చేస్తే వారు నశిస్తారని శివాజీ నమ్మకం.



DOWNLOADED FROM : https://cbseportal.com/

6) తప్పును సరిదిద్దడం :

ధర్మ ప్రభువైన శివాజీ, యవనకాంతను విడిపించి, ఆమెను గౌరవించి, తన సర్దారు చేసిన తప్పును సరిదిద్దాడు. శివాజీ ఈ విధంగా గొప్ప వ్యక్తిత్వం కలవాడు.

ii) మానవచరిత్రలోని తొలి రోజులలో ఆదిమానవుడు జంతువులతో సమానంగా జీవించాడు. జంతువులకు, ప్రకృతిలోని వర్షాలకు, గాలులకు, ఉరుములకు, మెరుపులకు భయపడి బిక్కుబిక్కుమంటూ కొండగుహలలో బ్రతికాడు. అటువంటి మానవుడు భయం విడిచి పెట్టాడు. ధైర్యం పుంజుకున్నాడు. అసాధారణ పర్వదినాలను సృష్టించాడు. గోడలపై జంతువుల బొమ్మలు చిత్రించి ఒక పర్వదినం సృష్టించాడు. పాటలు పాడాడు. అతనిలోని కళాతృష్ణను వ్యక్తీకరించిన ఆ రోజు కూడా పర్వదినమే. కాలికి గజ్జె కట్టిన రోజు – మానవుని ఉత్సాహాన్ని గమనించిన ఆ రోజునూ కవి పర్వదినమన్నాడు. చక్కని పదాలతో పాటలను అల్లిన మానవునిలోని కవితాశక్తిని గమనించి, ఆ రోజును పండుగ దినంగా కవి భావించాడు. చక్రం కనుగొన్న రోజు నిజంగా మానవజాతికి పర్వదినమే. అక్కడనుండే మానవజాతి అసలైన అభివృద్ధి ప్రారంభమైంది. . కనుకనే దాన్ని పర్వదినమన్నాడు కవి. నిప్పును కనుక్కొని పండుగ రోజుకు కమ్మని వంటకాలు సిద్ధచేయడం మరి పండుగే కదా ! మానవజాతికి, అదే పేర్కొన్నాడు కవి.

తప్పటడుగులు మాని, తాండవం చేసిన రోజును మనిషిలో ఉప్పొంగిన ఉత్సాహానికి పరవశించిన పర్వదినంగా పేర్కొన్నాడు కవి. మధురభాష నేర్చుకొన్న రోజును మానవుల భావ వ్యక్తీకరణకు అవకాశం దొరికింది కనుక ఆ రోజును పర్వదినంగా కవి పేర్కొన్నాడు. తేలికైన మాటలతో పాటలల్లిన రోజున మానవునిలోని కవిత్వ రచనాశక్తి బయటపడింది కనుక దానిని కూడా పండుగరోజుగా కవి పేర్కొన్నాడు.

వరిధాన్యం పండించిన రోజు నాగరిక మానవుడు ఆవిర్భవించాడు కనుక, అది పర్వదినమన్నాడు కవి. కళలు, కవిత్వం, జ్ఞానం, విజ్ఞానం, ప్రజ్ఞానం వికసించిన రోజులన్నీ మానవుల అభివృద్ధినీ, పురోగతినీ ప్రకటించిన రోజులే. కనుక అవి అన్నీ పర్వదినాలే అన్నాడు కవి.

**15 ఈ క్రింది ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయము** **2×4=8**

ఇచ్చిన నాలుగు ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు జవాబులు క్రింది సూచించిన రీతిగా ముఖ్యాంశాలు కలిగి ఉండి, అక్షర దోషాలు లేని సరైన పూర్తి జవాబులకు పూర్తి మార్కులు ఇవ్వాలి.

i) రామ సుగ్రీవుల మైత్రి

వాలి తన్ను చంపడానికి పంపిన వీరులని రామలక్ష్మణులను చూసి సుగ్రీవుడు భయపడటం

హనుమంతుడు రామలక్ష్మణులను సుగ్రీవుడు వద్దకు చేర్చుట, వాలితో గల వైరం చెప్పుట అగ్నిసాక్షిగా రామలక్ష్మణులు సుగ్రీవుడు మిత్రులగుట వాలితో యుద్ధం సముద్రాన్ని దాటించడానికి సుగ్రీవుడు సాయం.

ii) సీతాదేవిని దర్శించడంతో హనుమకు ఒక ముఖ్యకార్యం పూర్తి అయ్యింది. హనుమ రావణుడి శక్తిసామర్థ్యాలు తెలుసుకుందామనుకున్నాడు. అశోకవనాన్ని ధ్వంసం చేశాడు. అశోకవన ధ్వంసం గురించి రాక్షస స్త్రీలు, రావణునకు చెప్పారు. రావణుడు ఎనభైవేలమంది రాక్షసులను పంపాడు. హనుమ వాళ్ళను చంపాడు. చివరకు రావణుడు తన కుమారుడైన ఇంద్రజిత్తును పంపాడు. ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రంతో హనుమను బంధించాడు. అది హనుమపై స్వల్పకాలమే పనిచేసింది.

రాక్షసులు హనుమను రావణుని ముందు ప్రవేశపెట్టారు. హనుమ తాను రామదూతనని చెప్పి, రాముని పరాక్రమాన్ని చాటాడు. రావణుడు హనుమంతుని తోకకు నిప్పంటించి లంకలో తిప్పమన్నాడు. రాక్షసులు హనుమ తోకకు బట్టలు చుట్టి, నూనెతో తడిపి, నిప్పు ముట్టించి లంకానగరంలో ఊరేగించారు. హనుమ ఆకాశంలోకి ఎగిరి, విభీషణుని భవనం తప్పించి, మిగిలిన లంకంతా తగులబెట్టాడు. తరువాత హనుమ లంకను అంటించి తాను తప్పు చేశానని, సీతామాత ఆ మంటలలో కాలిపోయిందేమో అని, సందేహించాడు. సీత క్షేమంగా ఉందని చారణుల ద్వారా తెలుసుకొని సంతోషించాడు.

హనుమ 'అరిష్టం' అనే పర్వతాన్నుండి ఆకాశంలోకి ఎగిరాడు. మహేంద్రగిరి చేరి మహానాదం చేశాడు. జాంబవంతుడు ఆ ధ్వనిని విని హనుమ విజయం సాధించి వస్తున్నాడని వానరులకు చెప్పాడు.

Download FREE CBSE E-BOOKS
FREE!
CLICK HERE

DOWNLOADED FROM : https://cbseportal.com/

హనుమ మహేంద్రగిరి చేరాడు. పెద్దలకు నమస్కరించాడు. 'చూశాను సీతమ్మను' అని చెప్పాడు. ప్రయాణ విషయాలు వారికి చెప్పాడు.

అంగద హనుమదాదులు శ్రీరాముడు, సుగ్రీవుడున్న చోటుకు వెళ్ళారు. హనుమ, రాముడికి 'నమస్కరించి' 'చూశాను సీతమ్మను' అని చెప్పి, సీత ఇచ్చిన చూడామణిని రాముడికి ఇచ్చి సీతాన్వేషణ వృత్తాంతాన్ని రామునకు వివరించాడు.

iii) రామాయణ జీవన మూల్యాలు

* అన్నదమ్ముల అనుబంధం . భ్రాతృ భక్తి , గురుభక్తి , పితృభక్తి
* తల్లిదండ్రులు , ప్రజలయడ భక్తి , రక్షణ .
* ఉత్తమమైన ధర్మాలు ఆచరిస్తే మనిషి మనీషిగా ఎదగగలడు.
* రామరాజ్యం అన్నమాట సార్థకం. న్యాయం, ధర్మబద్ధత.

iv) **విశ్వామిత్రుని ఆగమనం** : దశరథుని పుత్రులైన రామలక్ష్మణభరతశత్రుఘ్నులు పెద్దవారవుతున్నారు. వేదశాస్త్రాలు అభ్యసించారు. విలువిద్యలో ఆరితేరారు. విశ్వామిత్రమహర్షి ఒకరోజు దశరథుని వద్దకు వచ్చాడు. తాను యజ్ఞాన్ని చేస్తున్నానని దానికి రాక్షసబాధ ఎక్కువగా ఉందని చెప్పాడు. యజ్ఞదీక్షలో ఉన్నందున రాక్షసులను శపించకూడదని అన్నాడు. యాగరక్షణకై తన వెంట రాముని, పదిదినాలు పంపమన్నాడు. దశరథుడు వశిష్ఠుని సలహాపై తనకిష్టం లేకపోయినా, విశ్వామిత్రుని వెంట రామలక్ష్మణులను పంపించాడు.

**గురుసేవ** : రామలక్ష్మణులు విశ్వామిత్రుని వెంట నడిచారు. విశ్వామిత్రుడు దారిలో వారికి బల, అతిబల విద్యలు నేర్పాడు. ఆ విద్యవలన అలసట, నిద్రరాదు. రాముడు విశ్వామిత్రునికి అనేకరకాల సేవలు చేశాడు.

**తాటకవధ** : గురుశిష్యులు మలద, కరూశ అనేప్రాంతాలకు చేరారు. అక్కడ తాటక అనే యక్షిణి పంటలను ధ్వంసం చేస్తోంది. విశ్వామిత్రుని ఆదేశంమేరకు రాముడు తాటకను చంపాడు.

**యాగరక్షణ** : విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో సిద్ధాశ్రమం చేరాడు. యజ్ఞదీక్ష చేపట్టాడు. రామలక్ష్మణులు ఆరురోజులు జరిగే ఆ యజ్ఞాన్ని జాగ్రత్తగా కాపాడుతున్నారు. ఆరవరోజు మారీచసుబాహులు వచ్చి యాగాన్ని ధ్వంసం చేయాలని చూశారు. రాముడు శీతేషువు అనే మానవాస్త్రంతో మారీచున్ని సముద్రం ఒడ్డునపడేటట్లు కొట్టాడు. సుబాహుణ్ణి ఆగ్నేయాస్త్రంతో చంపాడు. మహర్షియజ్ఞం పూర్తయింది. ఇలా రామలక్ష్మణులు గురువు విశ్వామిత్రుని యాగరక్షణ కర్తవ్యాన్ని, సమర్థులైన శిష్యులుగా నిర్వహించారు.

**16. ఇచ్చిన విషయాన్ని గూర్చి లేఖ వ్రాయండి** **1×4=4**

స్థలం , తేదీ 1/2 . సంబోధన 1/2 , చిరునామా 1/2 . సంతకం 1/2 2 marks

విషయాను గుణంగా రాస్తే 2 marks

వాక్యనిర్మాణం , అక్షరదోషాలు లేకుండా రాస్తే.

**17. ఈ క్రింది వానిలో ఎద్దైనా ఒక అంశం గూర్చి 200 పదాలకు మించకుండా వ్యాసం రాయుము.** **1×6=6**

* ఉపోద్ఘాతం. .1 Mark

* విషయ విశ్లేషణ. 4 Marks

* ముగింపు :--- సందర్భానుసారంగా అర్థవంతమైన జాతీయలు,సామెతలు ఉపయోగించి చక్కని

వాక్య నిర్మాణంతో వ్రాసినచో 2 Marks

8 అక్షర దోషములకు 1 మార్కు తగ్గించాలి. ఈ నియమం అన్ని ప్రశ్న జవాబులకు వర్తించును.

***

